## ఇగ్రామ్ సూరజ్(ఛత్తీస్ గఢ్)

ఇగ్రామ్ సూరజ్ ప్రాజెక్టు పంచాయితి & గ్రామీణాభివృద్ధి శాఖ కోసం స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన సింప్యూటర్ అనే చేతిలో పనిచేసే సాధనం వాడేలా రూపొందించారు. సింప్యూటర్ల సాయంతో సర్పంచులు నిర్ణయాలు తీసుకొనేలా ఒక చక్కని పటిష్టమైన సాఫ్టు వేర్ అప్లికేషన్ నుడేటాబేసును వృద్ధిచేయడం జరిగింది. ఈ డేటాబేస్ లోపరిజ్ఞానం, ఆరోగ్య రక్షణ, జీవనోపాధి, సాంఘిక న్యాయం, అర్థమాన సాంస్కృతిక, సహజ వనరులపై గ్రామస్థుల అంచనాలు తెలుసుకోవడానికి సాయపడుతుంది . సర్పంచులకు అవసరమయ్యే రీతిలో ఈ డేటాను స్థానిక భాషల్లో(హిందీ) సింప్యూటర్ ద్వారా ఓపెన్ సోర్స్ ప్లాట్ ఫామ్ పైములభంగా డేటా ఎంట్రీ చేయడానికి, దాయడానికి, వెలిదీసి చూపడం జరుగుతుంది.

**మైలు రాళ్లు :**

- ఇది దేశంలోనే సర్పంచుల స్థాయిలో తొలి ఓపెన్ సోర్స్పరిజ్ఞానంతో పనిచేసే సాధన ఆధారిత ప్రాజెక్టు.
- 873 గ్రామ పంచాయితీలున్న 10 బ్లాకులలో దీన్ని అమలు చేయడం జరిగింది.
- ఇందులో, స్వర్ణజయంతి రోజ్ గార్యోజన(ఎస్ జిఆర్వై పై సంపూర్ణ గ్రామ స్వరోజ్ గార్ యోజన(ఎస్ జిఎస్వై పై గ్రామీణ గృహ పథకం, 11 వ పంచవర్ష ప్రణాళిక పనులు, సాంఘిక సురక్ష పింఛను పథకాలు, జాతీయ కుటుంబ సహాయ, ప్రసూతి సహాయ పథకాలను పూర్తిగా కంప్యూటరీకరించడం జరిగింది.

ఫలితం :

- అక్షరాస్యులుగా ఉండే కన్నా ఇఅక్షరాస్యులుగా ఉండటం సులభం.
- ప్రాథమిక స్థాయిలో ఇఅక్షరాస్యతను పెంచాల్సిన అవసరం ఉంది.
- డేటాను యాక్సెస్ చేయడంలోపరిస్థితి మెరుగుకావడంతో, వివిధ పథకాలను నిర్వహించడం, అంచనా వేయడం సులభమైంది.
- ఇన్ ఫర్మేషన్టెక్నాలజీ కేవలం పట్టణాలకే పరిమితమన్న భ్రాంతి తొలగించింది.
- పట్టణాలకూ, గ్రామాలకు మధ్య ఉన్న అంతరాలని(డిజిటల్ డివైడ్) తగ్గిస్తోంది.

Source: http://chips.nic.in/content/projects.htm

## ఛాయిస్

(ఛత్తీస్ గడ్ఆన్ లైన్ ఇన్ ఫర్ మేషన్ఫర్ సిటిజన్ ఎంపవర్ మెంట్)

ఛత్తీస్ గడ్ప్రభుత్వం ఛాయిస్ అనే సేవను ఆరంభించింది. దీని లక్ష్యాలు ఏమిటంటే, ఎలాటి ప్రజోపయోగ సేవలైనా ఒకేచోట సమీకృతమై ఎక్కడనుంచైనా వాటిని ఎప్పిడైనా అందుకొనేలా సౌకర్యాలనేర్పరచడం. ఇందులో దాదాపు 130 ప్రభుత్వ సేవలు ఆన్ లైన్ గాప్రజలకు (జి2 సి, జి2 బి, జి2 జి) అందించడం జరుగుతుంది. వీటిలో ధృవపత్రాల జారీ, ఎలక్ట్రానిక్ చెల్లింపులు, ఫథకాల గురించిన సమాచారం, సమాచార నిర్వహణ వ్యవస్థ వగైరాలు కొన్ని. ఈ ప్రాజక్టు డిజిటల్ సంతకాలు, బయోమెట్రిక్ రక్షణా ఉపకరణాలవంటి తాజా పరిజ్ఞానాన్ని వాడుకొంటుంది .

ఛాయిస్ అనేది ఛత్తీస్ గడ్ఆన్ లైన్ ఇన్ ఫర్ మేషన్ఫర్ సిటిజన్ ఎంపవర్ మెంట్ అనేదానికి క్లుప్త రూపం. ఈ సేవలన్నీ ప్రజలకు http://www.choice.gov.in/index.jsp అనే అడ్రస్ లోలభ్యమౌతున్నాయి.

ఆధారం : http://www.ict4rd.net.in/projects.aspx?cat_id=5

## ఇపంచాయితీఛత్తీస్ ఘఢ్

చత్తీస్ ఘడ్ప్రభుత్వం పంచాయితీలను కంప్యూటరీకరించడం (http://epanchayat.cg.nic.in/) ఆరంభించింది. దానికై ఐసిటి పరిజ్ఞానంతో విశాట్ ఆధారిత కనెక్టివిటీని 16 జిల్లా పంచాయితీల్లో, 146 జనపథ్ పంచాయితీల్లో ఆరంభించడం జరిగింది. ఈ ప్రాజెక్టును పంచాయితీ డైరెక్టరేట్, ఛత్తీస్ ఘడ్నేషనల్ ఇన్ ఫర్మేటిక్స్సెంటర్ (ఎన్ ఐసి), నిక్ సిసంస్థల సాయంతో అమలుచేస్తోంది.

**ఆశిస్తున్న లాభాలు**

- గ్రామీణాభివృద్ధి పథకాలను పంచాయితీ స్థాయిలో ఆన్ లైన్ గఋర్యవేక్షించగల్గడం.
- గ్రామ పంచాయితీల గురించిన మౌలిక సమాచారాన్ని సేకరించి తద్వారా నిర్ణయ విదానాన్ని మెరుగుపర్చడం, దానికి భౌగోళిక సమాచారా వ్యవస్థ(జిఐఎస్) పరిజ్ఞాన ఆసరానివ్వడం వగైరా.
- గ్రామ పంచాయితీల వనరుల సంబంధమైన డేటాను సేకరించడం, పోగుచేయడం.
- గ్రామ పంచాయితీల ఆర్ధిక, ఆదాయ వనరుల సంబంధమైన డేటాను సేకరించడం, పోగుచేయడం.
- గ్రామ పంచాయితీలు ప్రభుత్వం, ప్రజల ద్వారా పొందిన నిధుల, విరాళాల సంబంధమైన డేటాను సేకరించడం.
- ఆన్ లైన్ గాలబ్దిదారులను పర్యవేక్షించగల్గడం.
- ఆన్ లైన్ గాఉద్యోగ ఉత్పత్తి పథకాలని పర్యవేక్షించగల్గడం.
- లబ్దిదారుల పథకాల, ఉద్యోగ ఉత్పత్తి పథకాల నిర్వహణలో మెరుగైన పారదర్శకత.
- ప్రభుత్వ ఇతర పథకాల గురించిన తాజా సమాచారం.
- పని పథకాలు, వ్యవహార నిర్వహణ, అకౌంట్స్ గురించిన సమాచార సేకరణ.

ఛత్తీస్ ఘఢ్ఇపంచాయితీ కోసం మరింత సమాచారానికి http://epanchayat.cg.nic.in/ పై క్లిక్ చేయండి.

**చత్తీస్ ఘడ్ లోభూరికార్డుల కంప్యూటరీకరణ**

చత్తీస్ ఘడ్ప్రభుత్వం భూరికార్డులను కంప్యూటరీకరించడం కోసం తాసీలు స్థాయిలో భూనియా అనే సాఫ్ట్ వేర్ ను (http://cg.nic.in/cglrc/about.htm) అమలు చేసింది. భూనియా అంటే, ఛత్తీస్ ఘడ్భాషలో భూమి అని అర్ధం. ఈ రాష్ట్రంలో 16 జిల్లాలు, 98 తాసీల్ లుఉన్నాయి. ప్రతి తాసీల్ కార్యాలయంలో ఈ ప్రాజెక్ట్ కింద ఒక సర్వర్, కనీసం రెండు క్లయింట్ కంప్యూటర్లను ఇన్ స్టాల్ చేయడం జరుగుతుంది.

ఖస్రా కోసం అభ్యర్ధనలిచ్చే ఎవరైనా సరే సంబంధిత తాసీల్ కార్యాలయాన్ని సంప్రదించి వెంఠనే ఆ◌ఁా రికాం◌ ◌డలను కంప్యూటర్ ద్వారా పొందవచ్చు. పట్వారీ కోసం ఎవరూ వేచి చూడనక్కరలేకుండా రికార్డులన్నీ కంప్యూటర్ లో అందుబాటులో ఉండటంవల్ల ప్రభుత్వం నిర్దేశించిన స్వల్ప రుసుము చెల్లించి వెంటనే వాటిని పొందవచ్చు.

భూనియాలో ప్రధానంగా డేటా ఎంట్రీ చేయడానికి, పరివర్తన చేయడానికి(ముటేషన్), రిపోర్టుల తయారీకి సౌకర్యాలున్నాయి. డేటా ఎంట్రీ ద్వారా, ఒక తాసీల్ లోని ఖస్రా రికార్డులను ఎంటర్ చేయడం, తాజా చేయడం, తొలగించడం, చూడటం చేయవచ్చు. ముటేషన్ మాడ్యుల్ ద్వారా భూపరివర్తనను నిర్వహ ◌ంచవచ్చు దీని ముఖ్య సౌకర్యం ఏమిటంటే, ముటేషన్ సంఖ్యను కొత్త ఖస్ర సంఖ్యలను సిస్టం ఆటోమేటిగ్గా ఉత్పత్తి చేస్తుంది. అదే వరసలో స్కాన్డ్ కాపీలను దాచే

వీలునిస్తుంది. మ్యుటేషన్ చెక్ లిస్ట్, చరిత్ర నిర్వహణ నిర్మాణం అన్నీ సాధ్యం అవుతుంది. ఖస్రా(పి II), ఖటౌని(B-1) రిపోర్టులను ఒక వ్యక్తికి లేదా మొత్తం గ్రామానికి రిపోర్ట్ జనరేషన్ మాడ్యుల్ ద్వారా తయారుచేసుకోవచ్చు. మ్యుటేషన్ చెక్ లిస్ట్ వల్ల ఖస్రాలలో ఇంకా పరివర్తన చేయాల్సిన రికార్డుల వివరాలు ఆపరేటరుకు అందుబాటులో సహాయకారిగాఉంటుంది. ఖస్రావారీ స్క్రీన్ లనుఅవసరాన్నిబట్టి ఎంచుకో వచ్చు. దీనివల్ల అప్ డేషన్ లోపిలాటి పొరబాట్లు జరగకుండా ఉంటుంది. ఒకసారి ఖస్రాలోని అన్ని అంశాలూ అప్ డేట్ అయ్యాకమొత్తం ఖస్రా ఐటోమేటిగ్గా చెక్ లిస్ట్నుంచి తొలగిపోతుంది.

ఈ వెబ్ సైట్ లక్ష్యం ఒక్కటే. తాసీలులో ఏర్పాటు చేసిన ఈ డేటా రికార్డులన్ని సరైనవా కాదా అని ఆన్ లైన్ గఋజల ఫీడ్ బాక్తీసుకొని నిర్ధారించడం. ఎలాటి కంప్లైంట్లైనా, సలహాలైనా వస్తే, వాటిని పరిశీలించి వెంటనే సరైన స్పందన తప్పక ఉంటుంది. పొరబాట్లున్న డేటాను చక్కదిద్దడం కూడా జరుగుతుంది. దానికి ఛత్తీస్ ఘడ్రాష్ట్ర రెవిన్యూ శాఖ సాయం ఉంటుంది. ఏ తాసీలు కార్యాలయంలోనైనా ఈ ప్రాజెక్టు అమలుకు సంబంధించిన కంప్లైంట్లను ఛత్తీస్ ఘడ్సెక్రటేరియట్, భూరికార్డుల కమీషనర్ కార్యాలయంలోని సీనియర్ అధికారులకు పంపవచ్చు.

పై సేవలను పొందాలనుకొనేవారు దయచేసి http://cg.nic.in/cglrc/about.htm పై క్లిక్ చేయండి.